# ఐతరేయం

డా॥ రావూరి భరద్వాజ



# ఐతరేయం

**డా. రావూరి భరద్వాజ**

సంపాదకీయం

# నేపథ్యం

ప్రయాణం రెండు రకాలు. ఒక ప్రయాణం వెలుపలిది. ఇది అందరికీ కనబడుతుంది. మరో ప్రయాణం లోపలిది. ఇది కొందరికే కనబడుతుంది. ఈ ప్రయాణీకుడు సాహిత్య కారుడయితే, చిత్రకారుడయితే, గాయకుడైతే; అతని రచనల్లో, చిత్రాల్లో, గానంలో, ఈ రెండవ ప్రయాణం తాలూకు ప్రభావం స్పష్టంగా కనబడుతుంది.

ఈ విషయాన్ని ఇక్కడే ఇప్పు..డే ప్రస్తావించడానికి కారణాలు చాలా ఉన్నాయి. అవన్నీ కాదు గానీ, కొన్నింటినైనా మీ ముందుంచడం అవసరమనుకొంటున్నాను.

మీ రనుకొంటున్నది నిజమే !

నేనిప్పుడు భరద్వాజను గురించి చెప్పబోతున్నాను, సుమారుగా నాలుగు దశాబ్దాలుగా సన్నిహితంగా తెలిసిన వాడు కావడం చేత, అతని వెలుపలి ప్రయాణాలు, లోపలి ప్రయాణాలూ- మిగిలిన వారికన్నా, కాస్త ఎక్కువగా తెలుసుకొనే అవకాశం నాకున్నది.

అతని కథల్లోని పాత్రిల్ని గురించి కూడా నాకు తెలుసు, ఆ పాత్ర అన్నింటినీ, నాకు తెలిసిన మనుషుల నుండే భరద్వాజ ఏరుకొన్నాడు. నాకు తెలియని మనషుల నుండి ఎన్నుకున్న పాత్రిల్ని గురించి, అతను నాకు తెలియ చెప్పాడు. అందుకే భరద్వాజ రచనలంటే నా కిష్టం. అతని రచనలకన్నా అతనంటే నాకు మరీ ఇష్టం.

ఏవి-బిగ్గరగా అరిచి చరిచి చెప్పాలో, ఏవి-సున్నితంగా, లలితంగా చెప్పాలో భరద్వాజకు తెలుసు కానీ, తెలియనట్టుగా, నిశ్శబ్దంగా ఉంటాడు. గప్పుమని వెలిగే లక్షణమూ, తళుక్కుమని మెరిసే లక్షణమూ అతని వ్యక్తిత్వంలో లేవు.

అలా కాస్తంత పై పొరను తొలిగిస్తే చాలు; అలా కాస్తంతా వెచ్చని వెలుగు తాకినా చాలు; ఇట్టే జ్వలించి పోతాడు.

భరద్వాజ వాక్యాలు కొన్ని పచ్చిగా ఉంటాయి. ఇంకొన్ని పచ్చగానూ, వెచ్చగానూ, ఉంటాయి. అవి తరచుగా ఆకలి వాసన వేస్తాయి. దరిద్రం వాసన వేస్తాయి; అప్పు....డప్పు...డు నిప్పు వాసనవేస్తాయి. వాడే మాటలలు పాతవే కావచ్చు గానీ - వాటిల్లోకి కొత్త ఊపిరులు నింపి, వేడినీ వాడినీ చొప్పించి, సరికొత్త రంగుల్లో వెలిగేలా చూస్తాడు. అతని రచనల్లో జన జీవితం కనబడుతుంది. ఆ జీవితంలోని కల్లోల ప్రభంజనమూ కనబడుతుంది.

జీవిత క్షేత్రంలో భరద్వాజ పండించిన అనుభవాల పంటలను, చాలా తక్కువ మంది పండించగలిగారనుకొంటున్నాను.

తల్లిదండ్రుల నైతిక జీవితమూ, అతననుభవించిన కటిక దారిద్ర్యమూ, పొందిన అవమానాలూ, కుహనా మిత్రుల కుట్రలూ, విద్యావంతులైన వారిలో గాంఢ్రిస్తున్న ఈర్ష్యా సూయలూ, భరద్వాజ లోజీవితాన్నీ, వెలి జీవితాన్నీ గాఢంగా ప్రభావితం చేశాయి. ఇవన్నీ కలిసి, అతన్ని ఆర్ద్రచిత్తుణ్ని చేశాయి. మొండివాణ్నీ చేశాయి. కొన్ని విషయాలను ఎంతో సులభంగా నమ్ముతాడు, ఇంకొన్ని

విషయిలను ఎవరు చెప్పినా, వాదించినా, రోదించినా అంతరాంతరాల్లో నమ్మడు గాక నమ్మడు

అతని జీవితాన్ని కాకులు దూరని కారడవితోనూ, చీమలు దూరని చిట్టడివితోనూ నేను పోలుస్తున్నాను. అడవిలో రకరకాల చెట్లు, ముళ్ళపొదలు, ఔషధులు, పిచ్చిమొక్కలూ, కలగా పులగంగా ఉన్నట్లే - అతని జీవితంలోనూ; మరీమంచివీ, మంచివీ, సాధారణమైనవీ, హీనమైనవీ, హీనాతిహీనమైన అనుభవాలు, చీకిరిబాకిరిగా, అల్లిబిల్లిగా అల్లుకొని, మెలుచుకొని పోయి ఉన్నాయి. ఏ మూల ఏ కొమ్మను కదిలించిన, ఇంకెక్కడో దూరంగా ఉన్న ఏదో లతస్పందిస్తుంది. అడవిలో రకరకాల మృగాలున్నట్లే-అతనికి తెలిసిన వారిలో పరమ క్రూరులూ, క్రూరులూ, అక్రూరులూ, ఉత్తములూ, మహోత్తములూ ఉన్నారు.

ఈ కారడవిలాంటి బతుకును బతికేస్తున్న దశలోనే, కాంతమ్మ అతని జీవితంలోకి ప్రవేశించింది. కలుపు మొక్కల్ని, ముళ్ళపొదల్ని, ఓర్పుగా, నేర్పుగా తొలగించింది. అతి ప్రయత్నం మీద, ఈ కారడవిని ఉద్యాన వనంగా తీర్చిదిద్దింది.

ఒకప్పుడు-అన్నింటి మీదా విరుచు పడిన భరద్వాజ-ఇప్పుడేమో సాంసారిక జీవిత చట్రంలోకి వొదిగిపోయాడు. ఈ వొదిగిపోవడం వెనుక, అతననుభవించిన మానసిక హింసలు సంక్షోభాలూ చాలా ఉన్నాయి.

ఆకాశవాణిలో ప్రసంగ కార్యక్రమాల ప్రయోక్తగా ఉన్నంత కాలమూ, తనవృత్తికి ఉపకరించే పత్రికలనూ, పుస్తకాలనూ చదువుతూ వచ్చిన భరద్వాజ - ఉద్యోగ విరమణం తరువాత-మరోరకం పుస్తకాలపై దృష్టిని మళ్ళించాడు. నిజానికి ఈ 'మళ్ళింపు' అన్నది అంతకు కొద్దికాలం ముందు నుండే భరద్వాజలో చోటు చేసుకున్నది. అలా చేసుకొన్నట్టు అతనికీ తెలియదు. అతని సన్నిహితులకూ స్పష్టంగా తెలియదు. ఉన్నత హిమపర్వత సానువుల్లో రూపును సంతరించుకొన్న మంచునది, చల్లగా, మెల్లగా, జారుతూ జారుతూ, పర్వతపాద ప్రాంతాలకు దిగివచ్చినట్లే, అతని జీవితమూ, జాలువారింది. అయితే ఆ ప్రవాహానికి వేగంగానీ, ఉరవడిగానీ లేవు; చిన్న చిన్న సుడిగుండాలూ, ఓ మాదిరి వరదలూ తప్ప.

1986 ఆగస్టు 1వ తేదీన, ఆ ప్రవాహం జలపాతంగా మారింది. ఆ తేదీ నుండి కాంతమ్మ దివంగతురాలయింది.

ఈ విషాద సంఘటన భరద్వాజ జీవితాన్ని ఎంతగానో సంక్షోభం అతని జీవితాన్ని పూర్తిగా మార్చివేసింది. అప్పుడెప్పుడో, కనపడీ కనపడనట్లున్న, 'మళ్లింపు'-ఇప్పుడు స్పష్టంగా, దయనీయంగా కనపడసాగింది. అంతకు ముందుదాకా, అతనిలో ఉన్న కొన్ని అస్పష్టమైన ఆలోనలు, ఇప్పుడు పూర్తి ఆకారాన్ని పొందాయి. అంతకు ముందున్న కొన్ని రకాల ఆలోచనలు, అతనిలో ఇమడలేక వెళ్ళిపోయాయి. వాటి స్థానాల్లోకి, కొత్త ఆలోచనలు, కొత్త భావాలు చొరుచుకొని వచ్చాయి. ఒక రకంగా ఇవి-మరీ కొత్తవి కూడా కాదు. చాలా కాలంగా, అతని లోపలి పొరల్లో దృశ్యా దృశ్యంగా ఉన్నవే! మందంగా పేరుకుపోయిన పైపొరలు చెదరి పోయాక- ఈ కొత్త ఆలోచనలు మరుస్తూ మరుస్తూ, బయటికొచ్చాయి.

అతని రచనల్లోకి, కొత్త పదజాలం ప్రవేశించింది. విధి, పరలోకం, అదృష్టం, ప్రభువు,

ఈశ్వరుడు, ప్రాప్తం, జన్మ జన్మాంతరాలు, తపస్సు, యోగం, ధాన్యం... వంటివి చాలా చోటు చేసు కొన్నాయి. ప్రతి పదాన్నీ ఆచితూచి పదాలను ఉపయోగించాడని అనలేం గదా!

తన మనసులో ఒక భావం పొటమరించాక, దాన్ని సంఘటనగా మార్చడానికి, భరద్వాజ ఎన్నో వారాలూ, మాసాలూ మధన పడిన సందర్భాలు నాకు తెలుసు, భావాన్ని సంఘటనగా మార్చాక, ఆ సంఘటనకు అనువైన వ్యక్తులను ఎన్నుకోవడంలోనూ, ఆ వ్యక్తులకు తగిన వాతావరణాన్ని కల్పించడంలోనూ, అతనెప్పుడూ, బద్ధకించలేదు. 'ఆలసట నా శరీరానికే తప్ప నాకు లేదు. నా అంతవేగంగా, నా శరీరమిప్పుడు పరుగెత్తుడం లేదు. ఇది నాకు బొత్తగా నిరుపయోగంగా ఉన్నది బావగారూ! అందుకే మార్చుకొందామనుకొంటున్నాను' అన్నాడొకసారి నాతో.

అతనికున్న రాజకీయ సామాజిక పరిజ్ఞానమూ, విషాదమయ జీవితాను భవమూ, సమకా లీన సమాజాన్ని అంచనా వేయడానికి, భరద్వాజకు బాగా తోడు పడింది, తోడు పడుతోంది.

జీతం డబ్బులకు అమ్ముడు పోయిన మేధావి వర్గాలను, డబ్బుతో అన్నింటినీ స్వాధీనం చేసుకొంటున్న సంపన్న వర్గాలను, అధికార పీఠాల మీదకూచుని, నైతిక విలువల గురించి అదేపనిగా బోధించే అవినీతి పరులనూ, గుర్తించడంలో అతనెప్పుడూ పొరబడలేదు. అవకాశం దొరికిన ప్రతిసారీ, వారి లోపాలనూ పాపాలనూ, ఎండగడతూనే వచ్చాడు. తూర్పారబడుతూనే వచ్చాడు. అనుశీలనం, అధ్యయనం, అభివ్యక్తీకరణం-ఇదీ భరద్వాజ వరస. ఈ వరసను తు.చ.లు తప్పకుండా పాటించి, అతను ఎన్నో విజయాలు సాధించాడు.

తనను తాను వ్యక్తం చేసుకోవడానికి, ఒక్కొక్కరి మార్గం ఒక్కో విధంగా వుంటుంది. ఆ మార్గం మనకు నచ్చినదీ కావచ్చు; నచ్చనిదీ కావచ్చు రచయిత అంతరంగాన్ని తెలుసుకోవడానికి, అతని రచనలు కొంతవరకూ మాత్రమే తోడ్పడతాయి. అతనికి డైరీ రాసే అలవాటుంటే- అవి అతన్ని అవగాహన చేసుకొనేందుకు మరింతగా తోడుపడతాయి. ఎందువల్ల నంటే, ఈ డైరీలు తన కోసం రాసుకొన్నవీ, తనను తాను నగ్నంగా చిత్రించుకొన్ననీ, తన కోపాలనూ, పాపాలనూ నిస్సిగ్గుగా చిత్రించుకొన్నవీ గనక. ఈ డైరీల్లో మన కిష్టంలేని చాలా విషయాలు, మన కిష్టంలేని రీతిలో ఉండవచ్చు. అలా ఉండడం చాలా సహజం కూడా, అలా ఉన్నప్పుడే అసలు సిసలు వ్యక్తిత్వం ఏ ఆచ్ఛాదనలూ, రంగులూ లేకుండా, పచ్చిగా, పిచ్చిగా బయటపడుతుంది.

కాంతమ్మ మరణించిన నాటి నుండి ఆ సంవత్సరాంతం దాకా, భరద్వాజ డైరీలో కాంతమ్మను గురించి ఉన్న విషయాలను, తేదీల వారీగా సంపుటీకరించాక 'నాలోని నీవు' అన్న పుస్తకం ప్రచురించబడింది. 1987వ సంవత్సరపు డైరీ లోని అంశాలతో 'అంతరంగిణి' అన్న పేరున రెండో పుస్తకం వెలువడింది. ఈ మూడోది 'ఐతరేయం'. ఇది 1988వ సంవత్సరపు డైరీలోని అంశాలతో కూర్చిన పుస్తకం.

ఈ మూడు పుస్తకాలనూ పరిశీలన వారికి స్పష్టంగా కనిపించే విషయాలు కొన్ని ఉన్నాయి. 'నాలోని నీవు' లోని స్త్రీ మూర్తి కాంతమ్మ, అతని అర్ధాంగి. అతను ప్రత్యణువుతోనూ ప్రేమించే ఆదర్శ గృహిణి, త్యాగమయి.

'అంతరంగిణి'లోని స్త్రీ మూర్తి, ఆ స్థాయి నుండి కొన్ని మెట్లు ఎత్తుకు ఎదిగింది. ఈమె 'అర్ధాంగి'

కన్నా 'ఆదర్శ గృహిణి' కన్నా మిన్న. 'నాలోని నీవు' లోని కాంతమ్మ వేరు. 'అంతరంగిణి'లోని స్త్రీ మూర్తి వేరు. ఈ మార్పు అతని దృక్పథంలో వచ్చింది. అలా మార్పు రావడానికి కారణం, భరద్వాజ లోపలగా చేసిన ప్రయాణం. ఈ ప్రయాణంలో, అంతకు ముందు, అతని చుట్టూ ఉన్న ప్రకృతిని అధిగమించి, కొత్త ప్రకృతిలోకి వచ్చాడు. ఈ నూతన పరిసరాల లోంచి ఆమె కనిపిస్తున్న తీరును 'అంతరంగిణి'లో చిత్రించాడు.

'ఐతరేయం' నాటికి, అతను లోలోపల చాలా దూరాలు ప్రయాణం చేశాడు. ఈ దీర్ఘయానం వల్ల, అతని పరిసరాలు బాగా మారిపోయాయి. అతని దృక్పథంలో అభిలషణీయమైన పరిణామాలెన్నో వచ్చాయి. ఇప్పుడీ నూతన దృక్కోణం నుండి, భరద్వాజ చాలా దూరాలనూ, లోతులనూ, ఎత్తులనూ, మౌలిక వర్ణాలనూ, వాటి కలగలుపు రంగులనూ చూస్తున్నాడు. అవి అందంగానూ, అపురూపంగానూ, అద్భుతంగానూ, ఆర్ద్రంగానూ, గోచరిస్తున్నాయి.ఆ ఎత్తు నుండి చూస్తున్నప్పుడు, తనకు కనిపించిన వాటిని కనిపించినట్టుగానే, అలా కనిపించినప్పుడు, తనకు కనిపించిన వాటిని కనిపించినట్టుగానే, అనిపించిప్పుడు అనిపించినట్టుగానే. అక్షర బద్ధం చేశాడు. అందువల్ల-సామాన్యమైన వాటిల్లోనే, అంతకుముందు కనిపించని వొక అసామాన్యతను అతను దర్శించగలుగుతున్నాడు. దీనినే ఒక ఉదాహరణ ద్వారా చెప్పుకొందాం. దూరంగా ఉన్న ఒక నక్షత్రాన్ని, మామూలు కంటితో చూసినప్పుడు కనిపించే తీరువేరు. భూమినుండి కాక-ఇంకేదో నభోమూర్తినుండి, మహాశక్తివంతమైన దూరదర్శిని ద్వారా చూసినప్పుడు కనిపించే తీరువేరు. ఎందుకని? ఈ మూడు సందర్భాలలోనూ, మనంచూసింది ఒకే నక్షత్రాన్ని, అయినా, ఒకసారి కనిపించిన రీతికీ, మరోసారి కనిపించిన రీతికీ, ఎక్కడా పోలికలుండవు. 'చూస్తున్న విధానం'లోని స్థాయీ భేదం కారణంగా, నక్షత్రపు రూపురేఖల్లో కూడా, మార్పు కనపడుతుంది. అయితే ఈ మార్పులన్నీ మనలోనూ, మనం చూసే విధానంలోనూ ఉన్నాయే తప్ప, 'అసలు వస్తువు' ఎప్పుడూ వొక్కటే! మూడవ దశలో కనిపించిన అద్భుతాలు, తొలి నుండీ ఆ నక్షత్రంలో ఉన్నాయి. కానీ మనం చూడలేక పోయాం. మన చూపును మరింత నిశితమూ, మరింత సన్నిహితమూ చేసుకొన్నప్పుడు, అదే నక్షత్రంలో మరెన్నో మహాద్భుతాలు గోచరించవచ్చు - గోచరిస్తాయి కూడా.

భార్యా, భర్త పరస్పరానురాగంతో కలిసి జీవించడం; బిడ్డలను కనడం; ఎవరో వొకరు ముందుగా మరణించడం; పోయిన వారికోసం, పోవలసిన వారు దు:ఖించడం సర్వసాధారణం. కానీ తృతీయ పురుషార్థాన్ని మించిన స్థితిని అర్థాంగిలో చూడగలగడమే అదృష్టం. ఆ స్థితి - అక్కడనే ఉండిపోక, విస్తరిస్తూ, ఆమెలో దైవాంశాన్ని కూడా చూడగలిగే దాకా ప్రస్తరించడం మరీ అదృష్టం. ఒకానొక విశేష సంస్కార దశను చేరుకొన్న తరువాత, 'ఆమె' క్రమంగా కరిగిపోయి, ఒక దివ్య సంస్కారం మిగిలిపోయింది. మిత్రుడు భరద్వాజ, ఇప్పుడిప్పుడే ఆ దశను చేరుకొంటున్నాడు. ఈ నా అభిప్రాయాన్ని బలపరిచే కొన్ని పంక్తులను ఇక్కడ ఉదహరిస్తున్నాను.

'మహాభక్తునికి భగవద్దర్శనం ఎలాంటిదో, నాకు నీ చిరునవ్వే అలాంటిదే--అంతకన్నా మించిందే' (నాలోని నీవు - పుట : 20)

'అనంతమైన సముద్రం, భూదేవికి గాఢంగా ఆలింగనం చేసుకొన్నది' (నాలోని నీవు-పుట: 54)

'ఆకాశం నిశ్శబ్ద గీతాలాపనం ఆపి, ఆవేపు వెర్రిగా చూసింది. అప్పటి దాకా గుసగుసలతో ఈలలు వేస్తో, ఆకుల్ని, మొగ్గల్ని, పువ్వుల్ని, చిన్నచిన్న గరిక మొక్కల్ని తాకుతో, పలకరిస్తో, చిలిపి గంతులేస్తో వీస్తున్న గాలి బాలలు, మనముంగిటి దాకా వచ్చి కనుబొమలు ముడిచి, దూరదూరంగా వెళ్ళిపోయారు, నేను కనపడంగానే. పిలిచినా వినిపించుకోకుండానే' (నాలోని నీవు - పుట: 62)

"నిశ్చలమూ, నిర్జీవమూ, నిరంజనమూ, నీరంజనమూ-అయిన ఇసుక సముద్రం మీదికి దయతో వాలిన నీటి మబ్బులాగా వచ్చావు; నా జీవితంలోకి" (నాలోని నీవు - పుట : 65)

"ఆకాశం మరీ పేదగా, బీదగా, దీనంగా వుంది. మాసిన చీర కప్పు కొన్నట్టుగా ఉంది. ఆ చీరనిండా చుక్కల చిల్లులే ఉన్నాయి. ఆ చిల్లుల్లోంచి వొళ్ళు కనబడకుండా దాచుకోడానికి, ఆకాశం ముడుచుకు పడుకొన్నట్టుగా ఉంది" (నాలోని నీవు - పుట : 71)

"ఆకాశం నీలం పాటలను పాడుతోంది. కొండలను కావిలించుకొన్న గాలి, మనమీదుగా లోయలోకి జారిపోతోంది. ..... తెల్లని రెక్కలను గాలిలో కదిలించుతూ ఉషస్మితం, నీ కనులను తేజోమయం చేయడం నేను చూశాను" (నాలోని నీవు - పుట 72)

"ఎవరో మెరుపు కొరడాలతో ఆకాశాన్ని ఛణేలుమని చరుస్తున్నారు. ఆ చరుపులకు తాళలేని ఆకాశం, చెవులు బద్ధలయ్యేలా ఉరుముతోంది. ఉరిమి ఉరిమి ఏడుస్తోంది వర్షంలాగా ... మంచులా, తువ్వరలా, తలంబ్రాలుగా, ముత్యాలుగా, ధారలుగా పడుతోంది వాన' (నాలోని నీవు - పుట: 80)

"నాకు తెలీని ఏ నక్షత్ర లోకాల కవతలనో కురిసిన వెలుగుల వానలకు, నాక నది పొంగిపొరలి, వెన్నెల వరదతో, ఆకాశమంతా నిండిపోయిందీరాత్రి" (నాలోని నీవు - పుట : 92)

"నా నిదురలోకి పాకుతూ వొచ్చే, నీలివర్ణ స్వప్నంలాగా ఉంది ఆకాశం. ప్రియావియోగ బాధాతప్త హృదయంతో మేఘుడు రాల్చిన అశ్రువుల్లా ఉన్నాయి. హిమబిందువులు"

(నాలోని నీవు-పుట : 94)

"కృష్ణా జిలాల్లో మునిగిన నందీశ్వరుని సగం మూపురంలాగా ఉన్నాడు అర్ధచంద్రుడు"

(నాలోని నీవు-పుట:97)

"తూరుపు తలుపులు ఇప్పుడప్పుడే విడులుతున్నాయి. కాంతుల శకలాలు, లోకం మీదికి చిందిపడుతున్నాయి. అడవిపూల పరిమళాల భారంతో, చలిగాలులు ఆయాస పడుతున్నాయి. రాతిరంతా పక్షుల గళాలలో బందీలయిపోయిన ఉషోగానాలు, కంఠ సీమల కవాటాలు తెరుచుకొని, మెరపుల లాగా శబ్దిస్తున్నాయి ఆకాశామంతటా, బద్ధకంగా వొళ్లు విరుచుకొని ఆవలిస్తూ మేలుకొంటున్నాయి నీడలు ... అందాల పోటీలో అపజయం పొందిన అతివల బాగా ఎలా తెలాపోతున్నాయి నక్షత్రాలు" (నాలోని నీవు - పుట : 123) త

"వెలుతురు పులకరించడం నాకు తెలుసు-నీవు నన్ను చూసినప్పుడు తీయదనం వికసించడం నాకు తెలుసు-నీవు నా కోసం వచ్చినప్పుడు" (అంతరంగిణి-పుట : 2)

"ఆకాశం నిండా విషాదం ఆవరించింది. వాయు తరంగాలు వెక్కివెక్కి పడుతున్నాయి. గిరి శిఖరాల నుండీ, అరణ్య గర్భాల నుండీ, శోక గీతికలు జాలువారుతున్నాయి.ఉషస్సుందరి దుఃఖతప్త హృదయంతో వివశ అయిపడి ఉంది" (అంతరంగిణి - పుట : 20)

"నీవు నేను కలుసుకొంటూ, విడిపోతూ తిరిగి కలుసుకొంటూ, తిరిగి విడిపోతూ, ఆడు కొంటున్న ఆడుకొంటున్న ఈ దాగుడుమూతులు, ఎప్పుడు మొదలయ్యాయో మనకు తెలియదు"

(అంతరంగిణి - పుట : 21)

"ఆకాశంలో రెండు మేఘ సమూహాల మధ్య ఘోరంగా  పోరు జరుగుతోంది. అవి ఉరుముల భాషలో అరచుకొంటున్నాయి. భూదేవి శిరస్సున దోసిళ్ళ కొద్దీ వెండి ముత్యాల తలంబ్రాలు పోస్తున్నాడు చంద్రుడు. ఆ ముత్యాల మెరుపులన్నీ వెన్నెలగా మారి, జారిపోతున్నాయి; కొండల మీదా, బండల మీదా; మొగ్గల మీదా, చిన్నారి బుగ్గల మీదా; పూల మీదా, పచ్చని నేల మీదా; చివరికి నా మీద కూడా ..." (అంతరంగిణి-పుట : 43)

"కిరణాల దారాలత వెలుతురు వస్తాలను నేస్తున్నాడు సూర్యుడు. అలా నేసిన వస్త్రాలకు రంగునద్ది ఆరేసినట్టుగా, తూరపు ఆకాశం కాషాయ వర్ణంలో మునిగి తేలుతున్నది. మేఘాలన్నీ గుంపులు గుంపులుగా పరుగులు తీస్తున్నాయి" వింటర్ పాలెస్ మీద విరుచుకు పడుతున్న రష్యను వీరుల్లాగా ..."  (అంతరంగిణి-పుట : 44)

"ఉషస్సంధ్యను కుంకుమతో అర్చన చేస్తున్నాడేమో సూర్యుడు; తూర్పు దిశ కాషాయపు వర్ణ ధూమాలతో కావురేసి పోయింది; విప్లవం నాటి రెడ్ స్క్వేర్ లాగా" (అంతరంగిణి-పుట : 44)

" ఆ చెట్టు నిండా ఎఱ్ఱని పూలెదుకున్నాయనుకొన్నావు? నీటికి బదులుగా నెత్తురు పోసి పెంచారేమో దాన్ని" (అంతరంగిణి-పుట : 45)

"వెన్నెలను దోసిలి నిండా నింపుకొన్నాను కనుల కద్దుకొందామని, కానీ, ఏం లాభం? వేళ్ళ మధ్యలోంచి నిశ్శబ్దంగా జారిపోయింది, అద్దుకొనే సమయానికి" (అంతరంగిణి-పుట:47)

"నీల వర్ణ మహా సాగరంలో తేలిపోతున్న కర్పూర ద్వీపంలాగా, చందమామా, ఆకాశంలో వెలిగిపోతున్నాడు" (అంతరంగిణి- పుట:48)

ఇలా ఉదహరించ వలసినవి, ఆ రెండు పుస్తకాల్లోనే చాలా ఉన్నాయి. 'ఐతరేయం' మీ ముందే ఉన్నది గనక, ఈ పుస్తకం నుండి ఉదహరించడం నేను మానివేస్తున్నాను.

విస్తృతమైన, గాఢమైన పరిశీలనం; విలక్షణమైన దృష్టి; సాత్వికమైన సంస్పందనం, విషయా విష్కరణం కోసం తీవ్రమైన మథనం-ఉన్నప్పుడు, తప్ప, ఇలాంటి జీవంతమైన చిత్రణలు సాధ్యం కావు

భరద్వాజ రచనల్లో ఒకానొక విశ్శబ్దజ్వాల అలుముకొని ఉంటుంది. అది-శీతాకాలపు చలి మంట లాగానూ ఉండవచ్చు; వేసవి కాలపు కొలిమి మంట లాగానూ ఉండవచ్చు. అయినా వాటి దారి వేరు, ఈ 'నాలోని నీవు'-'అంత రంగిణి'-'ఐతరేయం' అన్న మూడు పుస్తకాల దారీ వేరు. ఈ మూడింటిలోనూ,  ఆత్మీయమైన విషాదమయమైన, అనందదీప్తి గోచరిస్తూ ఉంటుంది. దిగంతమైన విషాద విశేష మొకటి దృశ్యమానమవుతూ ఉంటుంది.

చేతనా వరణానికి  ఆవలగా, భాసిస్తున్న నిత్య చైతన్య శక్తిని దర్శించాలన్న తహ తహ, ఒకానొక గుప్త స్మృతిని ఆవిష్కరించాలన్న సాంద్రమైన జిజ్ఞాస, ఈ మూడు పుస్తకాలోనూ స్పష్టంగా కనిపిస్తూ ఉంటుంది.

భరద్వాజ ఉపరితలం, ప్రశాంతంగా ఉండవచ్చు- కాదు - ఉన్నట్టు కనిపించవచ్చు; కానీ - అతని అంతరంగం మాత్రం అనుక్షణ సంగ్రామ రంగమే !

"నే ననుభవిస్తున్న భయంకరమైన ఈ స్థితిని చెప్పుకోవడానికి 'దుఃఖం' - 'విచారం' -'సంక్షోభం', - బాధ' -' నరకం' - వంటి సాదా సీదా పదాలు తప్ప, నాకేమీ స్ఫురించలేదు. 'ప్రతి రక్త కణమూ, క్షణంలోని సగంలోని సగంలోని సగమూ, కఠినాతి కఠినమూ', వంటి చచ్చు పుచ్చు వాక్యాలు తప్ప, నాకేమీ స్ఫురించలేదు. 'ప్రతి రక్త కణమూ, క్షణంలోని నగంలోని నగంలోని సగమూ, కఠినాతి కఠినాతి కఠినమూ, వంటి చచ్చు పుచ్చు వాక్యాలు తప్ప స్ఫురించలేదు. ఈ పదాలు వాక్యాలు నా మనఃస్థితిని ఆమడ దూరం నుండయినా చూపించలేక పోతున్నాయని నాకు తెలుసు. సహస్ర సహస్ర సహ స్రాంశాన్ని కూడా స్పృశించలేక పోతున్నాయనీ నాకు తెలుసు" (నాలోని నీవు - పుట : 29)

తమ అనుకొన్న భావం, తను కోరుకొన్నంత గాఢంగా, తీవ్రంగా, స్పష్టంగా, అందంగా, పదాలలోకి రానప్పుడూ; రాలేదన్న అనుమానం భరద్వాజకు కలిగినప్పుడూ! అంతకన్నా మంచి పదంగానీ, మంచి ప్రతీకగానీ, ఆ నిమిషాన అందనప్పుడూ; భావంలోని చిక్కదనాన్నీ, బరువునూ, పలచన చేయడానిక్కానీ, తేలిక చేయడానిక్కానీ భరద్వాజ ప్రయత్నించలేదు. భావం తాలూకు బరువునంతా మోయగల శక్తివంతమైన ఒక పదం, లేదా ఒక ప్రతీక-తనకు అందుబాటులో ఎలాగూ లేదు గనుక, బలహీనమైన ఆ పదాలనే వరసగా పేర్చి, భావం తాలూకు బరువును, తీవ్రతను, ఆ పదాల వరస నిండా పరిచిన సందర్భాలున్నాయి. ఉదాహరణకు -

"ఎంత రెంద రెందున్నా, అందరి మధ్యా నొంటరి వాణ్ని" (నాలోని నీవు - పుట : 1)

"నా కింకేమీ, ఏమీ ఏమీ వొద్దు దయామయా" (నాలోని నీవు - పుట : 8)

' 'మరి కొంతకాలం, నీ దుఃఖంలో కాగి కాగి కాగి, నవసి నవసి నవసి పోయాక గానీ ...' (నాలోని నీవు - పుట : 19)

"నన్నిలాగా వేధించి, బాధించి, రాపాడి, అరగదీసి..." (నాలోని నీవు - పుట : 34)

" ఈ అపజయం నన్ను ఆంధుణ్ని, బధిరుణ్ని, వికలాంగుణ్ని జీవచ్ఛవాన్ని చేసింది" (నాలోని నీవు - పుట : 46)

"దివ్య తేజోవాహినిలో స్నానమాడి, ఆ తేజస్సునే తాగి, ఆ తేజస్సునే అరగించి ఆ తేజస్సులోనే కలిసి మెలసి కలగలిసి పోయాక, ఆ తేజస్సు మాయమయి, కటిక కాటుక చీకటులు ముసిరినప్పుడెలా ఉంటుందో - అలా ఉండి నాకిప్పుడు" (నాలోని నీవు - పుట : 48)

"చూసీ, చూసీ. చూసీ, నా కళ్ళు జలగారిపోయినా సరే; వీటిని గురించి ఆలోచించి, ఆలోచించి, ఆలోచిస్తూనే నేను చచ్చినా సరే..." (నాలోని నీవు - పుట : 50)

"మళ్ళా, మళ్ళా, మళ్ళా - నిన్నెప్పుడైనా చూస్తావా? నా పిలుపు, నా రోదన, నీ దాక రావడం లేదా? రావడం లేదా? రావడం లేదా కాంతం? (నాలోని నీవు - పుట : 54)

"అందరి ముఖాలనూ తేరిపార చూసి ఉంటాయి. నా ముఖం కోసం, నీ వెరిగిన నా ముఖం కోసం, నీ చూపులతో, మునివేళ్ళ స్పర్శంతో, ఊర్పులతో నిండిన నా ముఖం కోసం .... నా కోసం

తపించి, తపించి ఎదురు చూసి, చూసి, చూసి ....' (నాలోని నీవు - పుట : 85)

"నువ్వే, నువ్వే, నువ్వే జ్ఞాపకం వచ్చి, అణు వణువునా చిదిమి పారేస్తున్నావు"

"విస్ఫోటించిన చండభాస్కర భీషణాతప జ్వాలా సంస్పర్శనంతో, నా జీవి క్షేత్రం, ఎండి, (నాలోని నీవు - పుట : 87)

"నీ కోసం ఇలానే, ఈ తీరాన ఎదురచూస్తూ, ఎదురు చూస్తూనే ఉంటాను" (నాలోని నీవు - పుట : 120)

"విస్ఫోటించిన చండభాస్కర భీషణాతప జ్వాలా సంస్పర్శనంతో, నా జీవి క్షేత్రం, ఎండి, బీటలువారి, శోషిల్లి కరిగిపోయింది. ఇప్పుడందులో మంటల పంటలు తప్ప, నిప్పుల పువ్వులు తప్ప, అగ్ని గర్భిత మహారణ్యాలు తప్ప-ఇంక ఏమీమోసులెత్తవు. నన్నిప్పుడు పొగలు సెగలు విరజిమ్ముతున్న నిప్పు కొండనుగా మార్చాడు పాడు దేవుడు" (నాలోని నీవు - పుట : 58)

"ఒక్కసారి - ఒకేనొక్కసారి నిన్ను చూసే, నీతోమాటాడే మహద్భాగ్యం, నాకెవరన్నా ప్రసాదించారో-నన్ను నేను శాశ్వతంగా వారికి అర్పించేసుకొంటాను కాంతమ్మా! ఒక్కసారి చాలు - ఒక్క నిమిషం - ఒకే నొక్కనిమిషం చాలు. ఇంక నేనేమీ కోరను" (నాలోని నీవు - పుట : 63)

"నేను, ఏవో, ఏవోవో అయిపోవడం నాకిష్టం లేదు, నేను - నేనుగానే ఉండాలి. నీవు, నీవుగానే ఉండాలి. అయితే మనిద్దరం 'ఒకటి'గానే ఉండాలి. నిన్ను ఉండాలి. నిన్ను చూస్తూ ఉండాలి. నిన్నే చూస్తూనే ఉండాలి. నిన్నే, చూస్తూ ఉండాలి. నిన్నే, నిన్నే, చూస్తూ చూస్తూ చూస్తూనే; అలా అలా చూస్తూనే, నీ కన్నుల్లో కనులుంచి చూస్తూనే, అనంత కాలాలదాకా ఉండాలని ఉంది." (అంతరంగిణి - పుట : 15)

"నీ గురించి-నీ గురించి వివరాలు కూడా, కంత కాలానికి నా గురించినవి కూడా-ఇలాగే, నీలాల నింగిలోకి, నీలి సముద్ర జలాల్లోకి ఇంకిపోతాయి మరింక కనబడకుండా. ఇదీ జీవితం" (అంతరంగిణి - పుట : 19)

"వారు ఖరీదైన పట్టుబట్టలు ధరిస్తారు. ఖరీదైన నగలు ధరిస్తారు. ఖరిదైన వెండి పళ్ళెరాల్లో ఖరీదైన నైవేద్యం ఉంచుతారు ఈ ఆరాధనకు హాజరయ్యేవారు కూడా ఖరీదైనవారే....' (అంతరంగిణి - పుట : 21)

"మరోసారి, ఇంకోసారి, పదే పదే చూసి, తాకి...నన్ను వేధించి, బాధించి, హింసించి ధ్వంసించి..." (అంతరంగిణి - పుట :26)

"నా ఆరాధ్య దేవత జ్ఞాపకాగ్నులతో కాలి, కాగి, మసిలి, మరిగిపోయాను ఈ పూట " (నాలోని నీవు - పుట : 40)

"ఈ దేశంలోని చాలా మంది అమ్మాయిల కలలు, మెఆసాలకు, దగాలకు, మంచనలకు, మాయలకు, దారిద్ర్యాలకు, శుష్కమైన ఆచారాలకు, నిరర్థకమైన కట్టుబాట్లకు లోనయి, ఎండి,రాలి పోతున్నాయని నాకు తెలుసు" (అంతరంగిణి - పుట : 42)

'సశేషం' రచనకు శ్రీకారం చుట్టిన నాటినుండీ; ఆ మాటకొస్తే ఆ రచన కవసరమైన విషయ సేకరణ ప్రారంభించిన నాటి నుండి - భరద్వాజ దృష్టిలో తాత్వికత చోటు చేసుకొన్నది. ఆ రచన

పూర్తయిన నాటి కింకా, అతను ఊగిసలాటలోఏ ఉన్నాడు. 'కలడు కలం డనెడు వాడు, కలడో లేడో? అని కాదు గానీ 'కలడు' అని గట్టి విశ్వాసం కూడా అతనిలో కుదురుకో లేదు. భార్య మరణం - అతన్నా సరిహద్దు  రేఖ నుండి, వొక ప్రక్కకు నడిపించింది. ఆ ప్రక్కనున్నది తాత్విక ప్రపంచమే. జీవితాన్ని గురించీ, మరణాన్ని పరంపరను గురించిన నూతన భావాలు, అతనిలో గురించీ, ఈశ్వరుణ్ని గురించీ, జన్మ పరంపరను గురించిన నూతన భావాలు, అతనిలో చోటు చేసుకొన్నాయి. ఆ రచన పూర్తయిన నాటి కింకా, అతను ఊగిన లాటలోనే ఉన్నాడు. 'కలడు కలం డనెడు వాడు, కలడో లేడో? అని కాదు ఆనీ, 'కలడు' అని గట్టి విశ్వాసం కూడా అతనిలో కుదురుకో లేదు. భార్య మరణం - అతన్నా సరిహద్దు రేఖ నుండి, వొక ప్రక్కకు నడిపించింది. ఆ ప్రక్కనున్నది తాత్విక ప్రపంచమే. జీవితాన్ని గురించీ, మరణాన్ని గురించీ, మరణానంతర జీవితాన్ని గురించీ, ఈశ్వరుణ్ని గురించీ, జన్మ పరంపరను గురించిన నూతన భావాలు అతనిలో చోటు చేసుకొన్నాయి. వాటిలో కొన్నింటిని, ఇక్కడ ఉదహరిస్తున్నాను.

"ఇదొక నాటకం. ఈ రంగం మీంచి నొకసారి నిష్క్రమించిన పాత్ర మరొసారి ప్రవేశించదు ... ఒక వేళ ప్రవేశించినా, మరో పేరుతో మరో రూపంతోనే !" (నాలోని నీవు - పుట : 21)

"మన మరణానంతరం, మనమేమీ కాబోవడం లేదనీ, మన శరీరాలు కుళ్లి, మట్టిలో - కలిసిపోవడమే నిమనీ, అనుకోవడం కన్నా 'ఇంకేదో అవుతాముసుమా!' అన్న ఆశతో జీవించడం లోనే తృప్తి ఉంది. ఇది భ్రమ కావచ్చు. ఇదే అసలైన సిసలైన-సత్యమూ కావచ్చు." (నాలోని నీవు - పుట : 41)

"భగవంతునితో నాకు పేచీలేదు... పసిబిడ్డనియ ఆ ప్రభువు పాదాలముందు పారాడాలని పిస్తున్నది. ఆయనను తలచుకొంటున& కొద్దీ-అలా తలచు కొనక ముందున్న భరద్వాజ అమాయ కతను తలచుకొని నవ్వుకొంటున్నాను... భగవంతుడేం చెబుతున్నదీ, ఏం చేస్తున్నదీ, నాకర్థమవు తున్నట్లుగా ఉంది; మనుషులకు దూరంగావెళ్లి, నా చుట్టు ఆకాశం వేపు చూసినా, దీనుల పసిబిడ్డల కన్నులు చూసినా.. దైవం అర్థమవుతున్న కొద్దీ అటు జరగడం ప్రారంభించాను... ముందు అతన్ని-అనుమానంగా చూశాను. భరవాసాతో కొంతకాలం గడిపాను. కొద్ది కొద్దిగా ఆధార పడుతూ పడుతూ, ఇప్పుడు పూర్తిగా విశ్వసించాను" (నాలోని నీవు - పుట : 51)

"బతుకు మీది ప్రీతికొద్ది, నేనే, యీ పాడు కొంపను పట్టుకు వేళ్లాడుతున్నాను" (నాలోని నీవు - పుట : 52)

"ఎక్కడి నుండో వచ్చాం. ఈ రేవులో పని చూసుకొన్నాం. వచ్చేప్పుడు మన వెంట తెచ్చుకొన్నవి రేవులో దింపాం. కొత్త వాటిని నింపుకొన్నాం. రేవులో ఆగిన ఆ కొద్ది ఘడియలకే పరిమితం, రేవుకు, నావకూ ఉన్న సంబంధం, నావకదిలించా-మరెక్కడ ఆగుతుందో, ఎప్పుడు ఆగుతుందో నావకూ తెలీదు-కర్ణధారికి తప్పు. ఈ రేవులోకి మరో నావ వస్తుంది. తన పని మొగిశాక (అదీ) వెడుతుంది. ఇదంతే!" (నాలోని నీవు - పుట : 54)

"మనస్సుకూ శరీరానికి జత కుదరడం లేదు... ఈ బరువును వొదిలించుకోవాలి. ఈ సంకెలను తెంపుకోవాలి. నాకు స్వేచ్ఛ కావాలి. నేనెవరో ఎక్కడ నుంచి వచ్చానో, ఎందుకొచ్చానో, ఇలాగే

ఎందుకు బతుకుతున్నానో, ఇక్కడ నుండి ఎక్కడకు వెడుతున్నానో, ఎందుకు వెడుతున్నానో, తెలియచేసే వారు కావాలి. ఆ జ్ఞానం కోసం నేనిప్పుడు తహ తహలాడి పోతున్నాను.'' (నాలోని నీవు - పుట : 67) '' నన్ను నేనే అన్వేషించుకొంటున్నాను.'' ((నాలోని నీవు - పుట : 84)

'' మనస్సు మహోత్సాహంతో ముందుకు దూసుకెడుతుంటే, ఆ వేగాన్ని అందుకోలేక శరీరం అలిసిపోతున్నది. తూలిపోతున్నది, ఎప్పుడో కూలిపోతుంది. ఈ పరమ సత్యం నాకు విశ్రాంతినీ, విచారాన్నీ కలిగించడం లేదు.'' (నాలోని నీవు - పుట : 90)

''సుకృతులకు ఈ శరీరాలు సాధనాలుగా మాత్రమే ఉపకరిస్తాయి.''(నాలోని నీవు - పుట : 92)

''నీ కోసం నా చుట్టూను, నాలోనూ అన్వేషిస్తున్న నన్ను చూసి, జాలితో కరిగి పోతున్నాయి చుక్కలు, సురిగిపోతున్నాయి దిక్కులు. (నాలోని నీవు - పుట : 92)

''ఈశ్వర పాద పీఠం ముందు అన్ని పదవులూ ఆశాశ్వతమైనవి... నా పాదాల కింద ఉన్న రెండడుగుల నేలనే నేను అర్థం చేసుకోలేక పోతున్నాను... అన్నింటిలోనూ నేను ఈశ్వరుణ్నే చూస్తున్నాను కనుక, నాకు ప్రత్యేక ఈశ్వర దర్శనమూ అవసరం లేదు ...'' (నాలోని నీవు - పుట : 95)

''జీవితం అపురూపమైన వరం'. అంటాడు కాళిదాసు, ఇతరుల పట్ల అది నిజం కావచ్చునేమెఆగానీ, నాకు మాత్రం ఇప్పుడది శాపంలాగే కనబడుతున్నది. ఈ శాపానికి విమోచనం ఎప్పుడో తెలియదు. అందుకే ఈ జీవిత వాహినికి, నువ్వా తీరానా-నేనీ తీరానా ఉండి-నిరీక్షించ వలసిందే!'' (నాలోని నీవు-పుట : 98)

''నీ వెవరో నాకు తెలీక ముందు, నాకు నేనూ తెలీదు. నీవు ఏఈ వరాన్ని నిర్దయగా లాగేసుకొని, నానించి వెళ్ళిపోయాక కూడా, నేనెవరో నాకు తెలీడం లేదు. నన్ను నేను తెలుసుకొన్నదల్లా నీ సాన్నిధ్యంలోనే. నీకు ముందూ, నీ తరువాతా, నాకు నేనే ఓ ప్రశ్నార్థకంగా నిలిచిపోయాను. ఇన్నిటికీ -చిన్నీ- నీ వెవరు? నే నెవరు? '' (నాలోని నీవు - పుట : 99)

''అన్నీ అందరూ దూరం కాగా కాగా, చివరకు నేనొక్కణ్నే మిగులు తాను, ఎలా ఈ లోకంలో కొచ్చానో, అలానే నిష్క్రమిస్తున్నాను-విధి చెప్పినట్లుగా ఆడి.'' (నాలోని నీవు - పుట : 112)

''ఇందరిలో ఉన్నా నేను వొంటరివాణ్ని, ఇప్పుడు నన్ను నేనే భరించలేకపోతున్నాను. నన్ను చూసి నేనే ఃభయపడుతున్నాను.'' (నాలోని నీవు - పుట : 118)

''ఏఈవు దాగొన్నావు. నీ కోసం నేను వెదుకుతున్నాను. ఇదీ జీవితం.'' (నాలోని నీవు - పుట : 121)

''ఈ జీవితం జీవిస్తున్నంత కాలమే సత్యంగా కనబడుతుంది-నాటకంలోని పాత్ర ఎలా సత్యమెఆ-అలా, అందులోంచి బయటి కొచ్చాక మిగిలిందే అసలై జీవితం, అదే సత్యంన'' (నాలోని నీవు - పుట : 122)

''నే నిప్పుడు నిరీహ స్థితిలో ఉన్నాను. నాకేమన్నా కావలసి ఉంటే, ఆ కావలసింది నీవు తప్ప ఇంకేమి కాదు; నీవు తప్ప ఇంకేమీ లేదు. (నాలోని నీవు - పుట : 124)

''ఎప్పటి కప్పుడు తెలిసినట్టే ఉంది, అసలేమీ తెలియక పోవడమే, ఇందులో తెలుసు కొనవలసిన రహస్యం.'' (నాలోని నీవు - పుట : 126)

''నా పాత్రకు సంబంధించినంత వరకూ ఇది, చరమాంకం అనుకొంటున్నాను. నా పాత్ర-తన

-తుది అభినయాన్నిప్పుడు నటిస్తున్నది. ఈ మహానాటకంలో, ఈ పాత్ర నిర్వహించవలసిన పని అయిపోగానే తెర వెనుకకు వెళ్ళిపోతుంది. తన 'వేషం' తీసేసి, రంగులు కడిగేసుకొని 'అసలు'గా మిగిలి పోతుంది.'' (అంతరంగిణి-పుట : 6)

''ప్రభూ! నేను మోయలేనన్ని కానుకలు గౌరవాలు నా మీద వర్షించకు. నేను భరించగలిగినవి మాత్రమే నాకు ప్రసాదించు. నేనొక గాజు ముక్కను. నీ కరుణ కిరణలేశం, తాకి నన్ను ప్రకాశమానం చేస్తున్నది. నీకు తెలియదని కాదు గానీ, ఇప్పటికే నా అర్హతలను మించి నాకు చాలా ఇచ్చావు.'' (అంతరంగిణి-పుట : 7)

''ఈ జ్ఞానేంద్రియాలు చాలా అల్పమైనవి. ఈ దుర్బల సాధనాలకే, ఈ విశ్వం ఇంత రమణీయంగా, ఈశ్వరుడు పరమ రమణీయంగా కనబడుతుంటే, ఈ ఇంద్రియాల శక్తి ఇంకా ఇంకా పెరిగితే, ఈ సమస్త లోకాల, ఇంకెంత అద్భుతంగా ఉంటాయో, చెప్పలేను, చాతకావడం లేదు.'' (అంతరంగిణి-పుట : 16)

''హద్దులులేని నీలాకాశంలోంచి, అడవులలోంచి, బిందువులుగా, జాలులుగా, వంకలుగా, వాగులుగా, నదులుగా పరువులెత్తే మహా ప్రవాహాలు, తమతో ఎన్ని రహస్యాలను తీసుకెళ్ళి సముద్రంలో గుమ్మరిస్తున్నాయెఆ ఎవరు చెబుతారు?'' (అంతరంగిణి-పుట : 18)

''నీ ఎవరు? నే నెవరు? మనం ఎందుకు కలిశాం? ఎందుకు విడిపోయాం? ఎవరు కారణం? ఈ స్వల్పకాలంలోనే, ఈ అనుబంధాలెందుకు? ఈ అనురాగాలెందుకు? ఎవరు చెబుతారు? ఎవరికి తెలుసు?'' (అంతరంగిణి-పుట : 20)

''నాకిక్కడేమీ బావుండడం లేదు కాంతం ! చాలా అసౌకర్యంగానూ, డిక్కిరిబిక్కిరవుతున్నట్లుగానూ ఉంది. నా శిక్షాకాలం పూర్తి కాలేదేమో - ఈ దేహంలోనే బందీగంతా ఉండిపోయానింకా.'' (అంతరంగిణి-పుట : 41)

ఇలా ఉదహరించవలసినవి, ఇంకా చాలా ఉన్నాయి.

'నాలోని నీవు' - 'అంతరంగిణి' చదివిన చాలామంది, ఆ పుస్తకంలోని 'ఆత్మీయమైన, విషాదమయమైన ఆనంద దీప్తి'ని దర్శించి హర్షించారు. భరద్వాజలో వొచ్చిన మార్పుకు స్వాగతం పలికారు.

వాటిలో కొన్ని చోట్ల శాఖా చంక్రమణాలు కనిపిస్తాయి. పునరుక్తులు కనిపిస్తాయి. కల్పనా సాహిత్యం లోనయితే, వీటిని పరిహరించడం అవసరమూగానీ ఇవి డైరీలు, వీటిని మార్చే, తిరిగి కూర్చే, అధికారం నాకు లేదని మనవి చేస్తున్నాను.

ఈ పుస్తకానికి 'ఐతరేయం' అన్న సముచితమైన శీర్షికను సూచించిన వారు, ప్రఖ్యాత రచయిత, బహుభాషా పండితులు, తత్త్వవేత్తలయిన, డాక్టర్ ఇలపావులూరి పాండురంగారావు గారు. వారికి నా కృతజ్ఞతలు.

'ఐతరేయం' పుస్తకం వెనుకగల చరిత్రను సంగ్రహంగా, తెలియ చేయడం మేరకు, నా సంపాదకీయాన్ని పరిమితం చేసుకొంటున్నాను. డాక్టర్ ముదిగొండ శివప్రసాద్‌గారు, భరద్వాజకు బాల్య మిత్రులు, నాకు మంచి మిత్రులు 'ఐతరేయం' స్మృతిరచన మాత్రమే కాదనీ, అదొక 'ఆర్షగీతం'

అన్న శివప్రసాద్ గారి అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. గడువు మేరకు, తమ రచనను పంపి సహకరించిన ఈ మిత్రునకు ధన్యవాదాలు.

'డైరీ'లోని అంశాలను ఎన్ని చేయడంలోనూ, ఎత్తి వ్రాయడంలోనూ, ముద్రణ ప్రతిని సిద్ధంచేయడంలోనూ, దివారాత్రాలు శ్రమపడిన ఆదర్శమిత్రులు శ్రీ వాడ్రేవు పురుషోత్తంగారు. వారికి నా హృదయపూర్వక నమస్కారాలు.

దయచూసి చదవండి. ప్రస్తుతానికి సెలవు

కవిరాజు సాహితీ సదనం త్రిపురనేని సుబ్బారావు
హైదరాబాదు : 890 8-6-1989

## ఆ ర్ష గీ త ం

'ఐతరేయం', కేవలం కాంతమ్మగారి కథా కాదు, భరద్వాజ గారి ఆత్మ కథా కాదు. ఇదొక అంతర్మథనం. సృష్టిలోని వైచిత్రికి స్పందించిన ఒక ఆర్ష కథనం. క్రౌంచ మిథునం పొందిన ఆవేదనతో స్పందించిన ఒక ఋషివలె, 'కాంతమ్మ మరణం' అనే నిమిత్తంతో స్పందించిన ఒక (రస) ఆర్ద్ర హృదయం నుండి జాలు వారిన అక్షఱ స్రవంతి ఇది. ఇక్కడ కాంతమ్మ తల్లి, చెల్లి, భార్య, బంధువు, దైవం - అనంత విశ్వం - కాంతమ్మ కేవలం ఒక సంకేతం, ఇది అర్థం కాక పోతే, 'ఇదంతా కేవలం భార్యా వియోగ కావ్యం' (ఎలిజీ)గానే, చాలా మంది భ్రమించవచ్చు.

అనాదిగా మానవుడు, ఈశ్వరుడ్ని ఏ పేరుతో పిలవాలో తెలియక ఆలోచనలో పడ్డాడు 'తండ్రీ' అన్నాడు. 'తల్లీ' అన్నాడు. 'శివుడు' అన్నాడు. 'శక్తి' అన్నాడు. 'శివశక్త్యాత్మకము' (అర్ధనారీశ్వరత్వం) అని ఊహించాడు. చైనా భాషలో దైవానికి 'ఫా+ము' అని పేరు 'ఫా' అంటే తండ్రి, 'ము' అంటే తల్లి. 'జహు-హ' అంటే, తల్లి+తండ్రి అని హిబ్రూ భాష. 'బ్రహ్+మా' ఇది సంస్కృతం. 'డి-ఓస్' ఇది గ్రీకు. 'జో-లస్' ఇది లాటిన్ 'అల్+అలా' ఇది అరబ్బు. ఇలా-సమస్త భాషలలోనూ, మతాలలోనూ, విశ్వాసాలలోనూ, శక్తితో కూడిన దైవాన్నే ఊహించారు.

భరద్వాజగారి కాంతమ్మ, లౌకిక పాఠకులకు, ఒక స్త్రీ. ఒక పెద్ద మనిషిగారి ఉత్తమ ఇల్లాలు. కాని, 'ఐతరేయం'లోని అంతర్యం, ఇంకా లోతైనది. అనంత శక్తి స్వరూపానికి, భరద్వాజ తన అన్వేషణలో, పెట్టుకొన్న ఒక పేరు కాంతమ్మ!

ఈ దృష్టితో ఈ పుస్తకాన్ని కాదు; ఈ డైరీల పరంపరలో వెనుకటివి కూడా చదవండి. కొత్త లోకాలు కనబడతాయి.

"చందమామ బొట్లు బొట్లుగా రాలే వెన్నెల చప్పుళ్ళు వినాలన్నా, నక్షత్రాల అడుగులు నవ్వడులు వినాలన్నా, హిమాణువుల గుస గుసలు వినాలన్నా, ఉషస్సుందరి మధుర గానాలు వినాలన్నా, రాతిరంతా మేలుకొన వలసిందే"! ఎంత కాల్పనికత! ప్రకృతి ఆరాధన! తాత్విక దర్శనం ! 'ఎంత అందంగా ఉన్నదీ ఉదయం ! కుంకుమ చేను విరబూసినట్లుగా ఉన్నది." మహాకవి కావడానికి ఇలాంటి అభివ్యక్తులు, నాలుగైదు చాలు!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Aitareyam**

* * *